TELANGANA RISING
CURE - PURE - RARE

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

అక్టోబర్ 2026 Vol. VIII, Issue 48






టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
OCTOBER 2026
Vol. VIII, Issue 48
http:softnet.telangana.gov.in



## బతుకమ్మ.. తెలంగాణ ప్రకృతిని పూజించే సాంస్కృతిక వైభవం

పూలను చూస్తే ప్రకృతి అందం గుర్తుకొస్తుంది. అదే పూలను పేర్చి పూజిస్తూ, పాటలు పాడుతూ, ప్రకృతితో మమేకమవుతూ పండుగ చేసుకోవడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చడం మన ఆడబిడ్డల సృజనాత్మకతకు, ప్రకృతిపై మనకున్న ఆత్మీయతకు నిదర్శనం. భూమి, నీరు, పూలు, మనిషి మధ్య విడదీయలేని అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తోంది.

వర్షాకాలం ముగింపు వేళ ప్రకృతి ప్రసాదించిన కాలానుగుణ పూలతో తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగలో ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ స్పృహ, మహిళల ఐక్యత, జానపద సంస్కృతి మిళితమై ఉంటాయి. చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసే సంప్రదాయం మన నీటి వనరులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంది. తెలంగాణ మహిళలు తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఈ సంప్రదాయం నేడు దేశవిదేశాల్లోనూ మన సంస్కృతి వైభవాన్ని చాటుతోంది.

ప్రపంచంలో అనేక పుష్పోత్సవాలు ఉన్నప్పటికీ, స్థానిక అడవి పూలను పేర్చి సామూహికంగా పూజిస్తూ, పాటలు, ఆటలతో ప్రకృతిని ఆరాధించే బతుకమ్మకు ప్రత్యేకమైన సాంస్కృతిక గుర్తింపు ఉంది. ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించడం, చెరువులను కాపాడుకోవడం, స్థానిక పూల వైవిధ్యాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది, ఆడపడుచులు బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేసింది, జిల్లాలకు ప్రత్యేక నిధుల్ని విడుదల చేసింది.

ఈ వేడుకల్ని టిసాట్ ప్రాంగణంలోనూ వైభవోపేతంగా నిర్వహించుకోవడం, మహిళా ఉద్యోగులు పవిత్రమైన బతుకమ్మను పేర్చి, ఆడి పాడడం టిసాట్ నెట్వర్క్ విద్యతో పాటు మన సంస్కృతి పరిరక్షణలో ముందుంటుందని మరోసారి చాటి చెప్పే అవకాశం మాకు కలిగింది. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, ప్రకృతిపై ప్రేమ, మన మూలాలపై మమకారం. పూల పరిమళంలా మన సంస్కృతి ప్రపంచమంతా వ్యాపించాలి. తెలంగాణ అస్తిత్వం తరతరాల పాటు వికసించాలి. అందరికీ బతుకమ్మ, దసరా పండగల శుభాకాంక్షలు.

బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి
సీఈవో టి-సాట్


- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరంట్ అఫైర్స్: సెప్టెంబర్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: భుజం నాడీ గాయాలకు ప్లాస్టిక్ సర్జరీతో పరిష్కారం.
- మనోమిత్ర: పెళ్లికి ముందు కలలు... పెళ్లి తర్వాత నిజాలు!
- రైతుమిత్ర: యాసంగి పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు
- స్ఫూర్తి: ఇంటర్నేషనల్ ఐకాన్ భాగ్యలక్ష్మి పాసులతో ముఖాముఖి




## విద్యా, ఉద్యోగ వార్తలు

### తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి కొత్త విధానం

తెలంగాణలోని 12 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎంపిక విధానాన్ని ప్రవేశపెట్టింది. అక్టోబర్ 13న జారీ చేసిన జీవో 31 ప్రకారం, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఉమ్మడి స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల ధ్రువపత్రాలు, విద్యార్హతలు, పరిశోధన వివరాలను పరిశీలించనుంది. అనంతరం సంబంధిత విశ్వవిద్యాలయాల స్థాయిలో విషయ పరిజ్ఞానాన్ని అంచనా వేయడం, డెమో క్లాస్, ఇంటర్వ్యూ వంటి దశల ద్వారా ఎంపిక చేపట్టే విధానం అమలులోకి రానుంది. రాబోయే రోజుల్లో అభ్యర్థులు తాజా నియామక ప్రకటనల కోసం విశ్వవిద్యాలయాల అధికారిక వెబ్‌సైట్లను పరిశీలించాలి.

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న

Continued on page 04

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న

Continued on page 05

### GENERAL STUDIES

ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన మార్గనిర్దేశం అందించేందుకు టి-సాట్ నెట్‌వర్క్ 'జనరల్

Continued on Page 06

### AROGYAMITHRA

రోడ్డు ప్రమాదాలు, బైక్ ప్రమాదాలు, ఇతర గాయాల వల్ల భుజం నుంచి చేతి వేళ్ల వరకు ఉండే నరాలు దెబ్బతింటే చేతి కదలికలు

Continued on page 10

### MANOMITHRA

పెళ్లి తర్వాత భార్యాభర్తల మధ్య ప్రేమతో పాటు పరస్పర గౌరవం, నమ్మకం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని క్లినికల్

Continued on page 11

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ప్రత్యేక టెట్ దరఖాస్తుల్లో సవరణలకు గడువు అక్టోబర్ 17



తెలంగాణలో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక టెట్–2026 దరఖాస్తుల్లో తప్పులు సరిచేసుకునేందుకు అక్టోబర్ 15 నుంచి 17 వరకు అవకాశం కల్పించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు తమ వివరాలు, పేపర్ ఎంపిక, ఇతర నమోదిత సమాచారాన్ని అధికారిక పోర్టల్‌లో పరిశీలించి అవసరమైన సవరణలు పూర్తి చేయాలి. పరీక్షలు నవంబర్ 16 నుంచి 21 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరగనున్నాయి.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదల



తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి 2027 మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను అక్టోబర్ 17న ప్రకటించింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులతో పాటు గతంలో పరీక్షల్లో తప్పినవారు, అర్హులైన ప్రైవేటు అభ్యర్థులకు కూడా ఈ షెడ్యూల్ వర్తిస్తుంది. ఫీజు చెల్లింపు తేదీలు, కోర్సుల వారీగా ఫీజు వివరాలు, ఆలస్య రుసుము నిబంధనలను విద్యార్థులు కళాశాలల ద్వారా లేదా అధికారిక ప్రకటనలో పరిశీలించాలి.

## ఐఐటీ హైదరాబాద్‌లో అధ్యాపక నియామకాలు, నవంబర్ 12 వరకు దరఖాస్తులు.



సంగారెడ్డి జిల్లా కంది సమీపంలోని ఐఐటీ హైదరాబాద్ వివిధ విభాగాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి అక్టోబర్ 16న కొత్త నియామక ప్రకటన విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 12 రాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంజినీరింగ్, విజ్ఞానశాస్త్రాలు, ఇతర సంబంధిత విభాగాల్లో ఉన్నత విద్యార్హతలు, పరిశోధన అనుభవం ఉన్నవారు పోస్టులవారీ అర్హతలను పరిశీలించాలి.

## హైదరాబాద్‌లో ఆయుష్ విభాగంలో ఉద్యోగాలు, అక్టోబర్ 22 వరకు అవకాశం



హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జాతీయ ఆయుష్ మిషన్ కింద వివిధ సేవల కోసం ఔట్‌సోర్సింగ్ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్, డైటీషియన్, మల్టీ పర్పస్ వర్కర్, యోగా ప్రొఫెషనల్, సైకోసోషియల్ కౌన్సెలర్ తదితర విభాగాల్లో అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 12 నుంచి 22 వరకు పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తులు సమర్పించాలి లేదా రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి. పోస్టులవారీ అర్హతలు నోటిఫికేషన్‌లో చూడాలి. (హైదరాబాద్ జిల్లా అధికారిక ప్రకటన)

“శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి” – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులకు ప్రత్యేక నియామక ప్రక్రియ



నల్గొండ జిల్లాలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ప్రత్యేక నియామక ప్రకటన అక్టోబర్ 15న విడుదలైంది. దరఖాస్తుల గడువు అక్టోబర్ 29 వరకు ఉంది. పోస్టుల సంఖ్య, కేటగిరీలు, విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్ నిబంధనలను ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగ అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్ పరిశీలించి గడువులోగా దరఖాస్తు చేయాలి.

## ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల్లో మాప్-అప్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపులు



కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల మాప్-అప్ కౌన్సెలింగ్‌పై అక్టోబర్ 15, 16 తేదీల్లో పలు ప్రకటనలు విడుదల చేసింది. కన్వీనర్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా కింద ఖాళీ సీట్లు, వెబ్ ఆప్షన్లు, కళాశాలల వారీ కేటాయింపులు, రెండో విడతలో రిపోర్టు చేయని అభ్యర్థుల వివరాలను ప్రకటించింది. కౌన్సెలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు తమ కోటా, కోర్సు, తాజా సీట్ల వివరాలకు అనుగుణంగా అధికారిక నోటీసును పరిశీలించాలి.

## ఏపీ డీఎస్సీ–2026లో 2,721 ఉపాధ్యాయ పోస్టులు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఎస్సీ–2026 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అక్టోబర్ 13న సంక్షిప్త నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఖాళీల్లో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకు 2,111 పోస్టులు, ప్రత్యేక విద్యకు 350 పోస్టులు, గురుకులాలు తదితర విద్యా సంస్థలకు 260 పోస్టులు కేటాయించారు. 85శాతం స్థానికత వర్తింపచేసే అవకాశాలున్నాయి. జిల్లా, పోస్టు, విద్యార్హతల వారీగా ఖాళీల వివరాలను నోటిఫికేషన్‌లో పరిశీలించవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు నవంబర్ 10 నుంచి 30 వరకు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు టెట్ అర్హత, సంబంధిత విద్యార్హతలు, వయోపరిమితి నిబంధనలను పరిశీలించి దరఖాస్తు

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 12

- సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది – 2005
- కెకె బిర్లా (భారత పారిశ్రామికవేత్త) జయంతి – 1918
- ప్రముఖ సోషలిస్టు నాయకుడు, సిద్ధాంతకర్త రామమనోహర్ లోహియా మరణం – 1967

“ఏ ప్రాణికీ హాని కలిగించకుండా ఉండటమే ఉత్తమమైన ధర్మం” – బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో పిరమిడ్, ట్రయాంగిల్స్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. మాథమాటిక్స్ & రీజనింగ్ లో భాగంగా త్రికోణమితి 1,2 &3 పాఠాలతో పాటుగా ఇండియన్ ఎకనామీలో అగ్రికల్చర్ సెక్టార్ – 1 & 2, భారతదేశ జనాభా పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mixtures And Alligations (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence:Figural Series \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Indian Fiscal System - Budget (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Applications of Trigonometry (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Applications of Trigonometry (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Prism & Pyramid \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence: Problem Solving - Inequalities \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - FRBM Act, Finance Commission (Part-3) \| T-SAT |
| RRB-ALP-2026\|Quantitative Aptitude-Triangles & It's Various Kinds Of Centres-Median & Centroid (P-1) |
| RRB - ALP - 2026 \| International Relations : India & Neighboring Countries (India & China) Part-1 |
| RRB - ALP - 2026 \| Pure Maths : Trigonometry (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Agriculture Sector (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Math's : Trigonometry (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - Agriculture Sector (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-2) |
| RRB - ALP - 2026 \| International Relations: India - Pakistan Relations \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Math's: Trigonometry (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Triangles & It's Various Kinds of Centers (Part-3) |
| RRB - ALP - 2026 \| International Relations: India - Bangladesh Relations \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - భారతదేశ జనాభా (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Indian Economy - భారతదేశ జనాభా (Part-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 13

- ప్రసిద్ధ సంగీతజ్ఞుడు, ప్రముఖ వైణికుడు చిట్టిబాబు జననం 1936
- ప్రకృతి విపత్తు తగ్గింపు కోసం అంతర్జాతీయ రోజు
- స్వామీ వివేకానందుని శిష్యురాలు, పూర్వాశ్రమంలో మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ అనే పేరుగల సిస్టర్ నివేదిత మరణం – 1911
- నస్రత్ ఫతే అలీ ఖాన్ (ప్రపంచ ప్రఖ్యాత సంగీతకారుడు) పుట్టినరోజు – 1948
- ప్రముఖ హిందీ సినీ గాయకుడు కిషోర్ కుమార్ మరణం – 1987

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. కరెంట్ ఎఫైర్స్ లో జాతీయ & అంతర్జాతీయ అంశాలు, ముఖ్యమైన తేదీలు పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అర్థిమెటిక్ –సగటు, వయసు పాఠాలతో పాటు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ లో భాగంగా ఏసీ మెషిన్స్ – మోటార్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.




## Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Quantitative Aptitude - Arithmetic : Ratio Proportion (Part-3) \| TSAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Verbal Reasoning: Mathematical Operations \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : National Issues (Part-2) (May 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : కులం - వెలి, బహిష్కరణ (పార్ట్ -3) \| TSAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Quantitative Aptitude - Arithmetic : Partnership (Part-1) (భాగస్వామ్యం) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Verbal Reasoning: Venn Diagram \| T-SAT |

"జీవితంలో వైఫల్యాలూ భాగమని భావించగలిగినప్పుడే వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోగలుగుతాం" - అబ్దుల్ కలాం


Continuation...

# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : International Issues (May 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : మహిళలు (పార్ట్-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : మహిళలు (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : Important Days (June 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Quantitative Aptitude - Arithmetic : Partnership (Part-2) (భాగస్వామ్యం) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Verbal Reasoning: Blood Relations (రక్త సంబంధాలు) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Quantitative Aptitude - Arithmetic : Percentages (Part-1) (శాతములు) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Verbal Reasoning: Data Sufficiency \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : Telangana Issues (Part-1) (June 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : NCRB Report \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Quantitative Aptitude - Arithmetic : Percentages (Part-2) (శాతములు) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Verbal Reasoning: Puzzle Test \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : Telangana Issues June 2026) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 : PAPER-1: Social Exclusion : ట్రాన్స్‌జెండర్ల సమస్యలు \| T-SAT |

## Gs for all CE: టి-సాట్ పాఠాలు విజయానికి బాటలు

ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన మార్గనిర్దేశం అందించేందుకు టి-సాట్ నెట్‌వర్క్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నియామక పరీక్షలకు ఉపయోగపడే కీలక అంశాలను ఇందులో సమగ్రంగా వివరిస్తున్నారు. ముఖ్యంగా, సమకాలీన పరిణామాలు, జనరల్ స్టడీస్‌కు సంబంధించిన విషయాలను నిపుణులు సులభమైన భాషలో బోధిస్తూ అభ్యర్థులకు మెరుగైన అవగాహన కల్పిస్తున్నారు. ఈ తరగతులు అభ్యర్థుల్లో విషయ పరిజ్ఞానం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, క్రమబద్ధమైన సాధనతో ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యాలను చేరుకునేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయి.




# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian Geography - Forest (అడవులు) (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Pure Maths - L.C.M - H.C.F (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General English - Articles (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - తెలంగాణలో దళిత ఉద్యమం \| General Studies for All CE \| T-SAT |
| Pure Maths - L.C.M - H.C.F (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"దుఃఖాన్ని మరిపించగల దివ్యమైన ఔషధం పనిలో నిమగ్నమవడం" - సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

- General English - Articles (Part-2) | General Studies for All Competitive Exams | T-SAT
- Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-1) || General Studies for All Competitive Exams
- Telangana History (Modern) - Girijana Udyamalu (Part-1) | General Studies for All CE | T-SAT
- Pure Maths - L.C.M - H.C.F (Part-3) | General Studies for All Competitive Exams | T-SAT
- Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-2) || General Studies for All Competitive Exams
- Telangana History (Modern) - Girijana Udyamalu (గిరిజన ఉద్యమాలు) (P-2) | General Studies for All CE
- General English - Spelling Rules | General Studies for All Competitive Exams | T-SAT
- Indian Geography - Soils (నేలలు) (Part-1) || General Studies for All Competitive Exams || T-SAT
- Pure Maths - L.C.M - H.C.F (Part-4) | General Studies for All Competitive Exams | T-SAT
- General English - Question Tags | General Studies For All CE
- Telangana History (Modern) - Telangana Sayudha Poratam (Part-1) | General Studies for All CE
- Indian Geography - Soils (నేలలు) (Part-2) || General Studies for All Competitive Exams || T-SAT
- Pure Maths - Progression (Part-1) (శ్రేఢులు) | General Studies for All Competitive Exams | T-SAT
- General English - Modal Verbs-May, May Be, Might | General Studies For All Competitive Exams | T-SAT
- Telangana History (Modern) - Telangana Sayudha Poratam (Part-2) | General Studies for All CE
- Pure Maths - Progression (Part-2) (శ్రేఢులు) | General Studies for All Competitive Exams | T-SAT

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 14

- ప్రపంచ ప్రమాణాల దినోత్సవం
- సి.బి.ముత్తమ్మ మరణం (నేషన్ యొక్క మొదటి మహిళా కెరీర్ దౌత్యవేత్త మరియు మొదటి మహిళా రాయబారి) – 2009
- ప్రొఫెసర్ అమర్త్యసేన్‌కు 1998 ఆర్థిక శాస్త్రానికి నోబెల్ బహుమతి వచ్చింది – 1998
- గజల్ గాయకుడు, గజల్ శ్రీనివాస్ పుట్టినరోజు - 1966

"చెడుగా ఆలోచించే గుణమే సగం సమస్యలకు కారణం" - రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## Current Affairs: తాజా పరిణామాలపై నిరంతర అవగాహన

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సిలబస్‌పై పూర్తి అవగాహనతో పాటు తాజా పరిణామాలపై పట్టు సాధించడం ఎంతో ముఖ్యం. ఇందుకోసం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా టి-సాట్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు దేశ, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో చోటుచేసుకుంటున్న ముఖ్యమైన పరిణామాల గురించి తెలుసుకోవచ్చు. పోటీ పరీక్షలకు అవసరమైన సమకాలీన అంశాలను సులభంగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంది.




## CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs : Important Days (October - 2026) \| T-SAT |
| Current Affairs - Telangana Issues \| September - 2026 \| T-SAT |
| Current Affairs - International Issues \| September - 2026 \| T-SAT |
| Current Affairs - National Issues \| September - 2026 \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 15

- అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం (UNO)
- గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే / ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం
- భారత దేశపు మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జననం – 1931
- ప్రపంచ వైట్ కేన్ డే / ప్రపంచ తెలుపు చెరకు దినోత్సవం
- భారతీయ అధ్యాత్మిక గురువు, షిర్డీ సాయిబాబా మరణం – 1918
- మొదటి విమానయాన సంస్థ 'టాటా ఎయిర్‌లైన్స్' టాటా ప్రారంభించింది – 1932
- ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యుడు వెంపటి చినసత్యం జననం - 1929

"పరిస్థితులు ఎలా ఉన్నా మనం మనలా ఉండగలగడమే మన బలం" - నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

EMPLOYMENT News



ఈ వారం విడుదలైన ముఖ్య ఉద్యోగ, ప్రవేశ నోటిఫికేషన్లు....

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, యూకో బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇండియన్ ఆర్మీ, కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ తదితర సంస్థల్లో పలు పోస్టుల దరఖాస్తులు ఆహ్వానం. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఇండియన్ ఆర్మీలో ప్రవేశాలకు అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

## EMPLOYMENT News

- బెంగళూరు - హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- యూకో బ్యాంక్ లో అప్రెంటిస్ పోస్టులు
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో డిప్యూటీ తహసిల్దార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-3, సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్-2 తదితర పోస్టులు
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ టెక్నీషియన్ పోస్టులు
- ముంబై - నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ లో స్పెషలిస్ట్ పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ లో వివిధ పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్ పోస్టులు
- న్యూడిల్లీ - ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో ఇంటర్న్ షిప్పులు పోస్టులు
- ముంబై - ద టాటా మెమోరియల్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు
- గురుగ్రామ్ - రైట్స్ లిమిటెడ్ లో కన్సల్టెంట్ పోస్టులు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ... దేశంలోని కళాశాలలు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఆర్ఎఫ్, పీహెచ్ డీ ప్రవేశాల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ – నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్ (2026, డిసెంబర్) నిర్వహిస్తుంది.

- హైదరాబాద్ - ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ పీజీ ప్రవేశాలు
- శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ, పీహెచ్ డీ ప్రవేశాలు
- ఇండియన్ ఆర్మీ - (10+2) టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ లో ఇంజినీరింగ్ డిగ్రీ ప్రవేశాలు
- న్యూడిల్లీ - సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ లో పీహెచ్ డీ ఫెలోషిప్పులు ప్రవేశాలు

“ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నీ గురించి మంచిగా మాట్లాడుకున్నట్లే” - స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్యమిత్ర: భుజం నాడీ గాయాలకు ప్లాస్టిక్ సర్జరీతో పరిష్కారం



రోడ్డు ప్రమాదాలు, బైక్ ప్రమాదాలు, ఇతర గాయాల వల్ల భుజం నుంచి చేతి వేళ్ల వరకు ఉండే నరాలు దెబ్బతింటే చేతి కదలికలు తగ్గిపోయి, రోజువారీ పనులు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయని కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ వివరించారు. బ్రాకియల్ ప్లెక్సస్, పెరిఫెరల్ నరాల గాయాలు, వాటి లక్షణాలు, చికిత్సా పద్ధతులపై నిర్వహించిన ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో ఆయన పలు ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. నరాలు దెబ్బతిన్నప్పుడు నొప్పి, తిమ్మిరి, స్పర్శ తెలియకపోవడం, కండరాల బలహీనత, చేతిని పైకి ఎత్తలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, బైక్ ప్రమాదాలు, ఎత్తు నుంచి పడిపోవడం వంటి సందర్భాల్లో ఈ గాయాలు సంభవించే అవకాశం ఉంటుందని తెలిపారు. నరాలకు గాయం జరిగినప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైనప్పుడు EMG, NCS, MRI వంటి పరీక్షల ద్వారా గాయం తీవ్రతను గుర్తించడం ముఖ్యమని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో మందులు, విశ్రాంతి, ఫిజియోథెరపీతో ఉపశమనం లభిస్తుందని, మరికొన్ని సందర్భాల్లో నరాల మరమ్మతు, నర్వ్ గ్రాఫ్టింగ్, నర్వ్ ట్రాన్స్‌ఫర్ వంటి శస్త్రచికిత్సలు అవసరమవుతాయని వివరించారు. చికిత్స ఆలస్యం కావడం వల్ల కండరాలు శాశ్వతంగా బలహీనపడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. శస్త్రచికిత్స అనంతరం ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ ద్వారా చేతి కదలికలు, వస్తువులను పట్టుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. ఆధునిక మైక్రోసర్జరీ, నరాల పునర్నిర్మాణ పద్ధతులు చికిత్సలో ఉపయోగపడుతున్నాయని వివరించారు. బైక్ ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం, సురక్షితంగా వాహనాలు నడపడం, రక్షణ చర్యలు పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించుకోవచ్చని డాక్టర్ పి. ప్రకాష్ సూచించారు.

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 16

- ప్రపంచ ఆహార దినోత్సవం
- ప్రపంచ అలెర్జీ అవగాహన దినోత్సవం
- అంతర్జాతీయ ప్రపంచ వెన్నెముక దినోత్సవం
- ప్రముఖ నృత్య కళాకారిణి, సినీ నటి హేమమాలిని జన్మదినం – 1948

"మనకు చాలా విజ్ఞానం ఉందని గర్వించడం అంతటి అజ్ఞానం మరోటి లేదు" - ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## మనోమిత్ర: పెళ్లికి ముందు కలలు... పెళ్లి తర్వాత నిజాలు




పెళ్లి తర్వాత భార్యాభర్తల మధ్య ప్రేమతో పాటు పరస్పర గౌరవం, నమ్మకం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని క్లినికల్ సైకాలజిస్ట్ చేతన్ వర్మ ఏ.ఎస్. తెలిపారు. పెళ్లికి ముందు భాగస్వామిపై ఎన్నో ఆశలు, కలలు ఉంటాయని, అయితే పెళ్లి తర్వాత కుటుంబ బాధ్యతలు, ఆర్థిక సమస్యలు, కుటుంబ సభ్యుల జోక్యం కారణంగా అంచనాలకు, వాస్తవాలకు మధ్య తేడాలు ఏర్పడతాయని వివరించారు. చిన్న చిన్న అపార్థాలు పెద్ద గొడవలకు దారితీయకుండా ఉండాలంటే భార్యాభర్తలు ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకోవాలని సూచించారు.

ఈ అంశాలపై నిర్వహించిన 'పెళ్లికి ముందు కలలు.. పెళ్లి తర్వాత నిజాలు!' కార్యక్రమంలో క్లినికల్ సైకాలజిస్ట్ చేతన్ వర్మ ఏ.ఎస్. పాల్గొని పలు విషయాలను వివరించారు. పెళ్లి తర్వాత ప్రేమ తగ్గకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భాగస్వామి అంచనాలను అర్థం చేసుకోవడం, కోపాన్ని నియంత్రించుకోవడం, అభిప్రాయ భేదాలను పరిష్కరించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డబ్బు, కుటుంబ బాధ్యతలు, అత్తమామల జోక్యం, ఉద్యోగ ఒత్తిడి వంటి అంశాలు దాంపత్య జీవితంపై చూపే ప్రభావాన్ని వివరించారు. అనుమానాలు, భాగస్వామిని ఇతరులతో పోల్చడం, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించకపోవడం వల్ల సంబంధాల్లో సమస్యలు ఏర్పడే అవకాశముందని తెలిపారు.పిల్లలు పుట్టిన తర్వాత కూడా భార్యాభర్తల మధ్య అనుబంధం కొనసాగించడం, ఒకరి భావాలను మరొకరు గౌరవించడం, కష్టాల్లో ఉన్నప్పుడు సలహాలు ఇవ్వడంతో పాటు ఓపికగా వినడం అవసరమని సూచించారు. దాంపత్య జీవితంలో అవమానాలు, బెదిరింపులు, హింస ఎదురైనప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తగిన సహాయం తీసుకోవాలని తెలిపారు. సమస్యలు తీవ్రంగా మారినప్పుడు క్లినికల్ సైకాలజిస్ట్‌ను సంప్రదించడం ద్వారా సరైన మార్గదర్శకత్వం పొందవచ్చని వివరించారు. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం ప్రేమతో పాటు నమ్మకం, పరస్పర అవగాహన, గౌరవం, బాధ్యతలను పంచుకోవడం ఎంతో అవసరమని సందేశమిచ్చారు

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 17

- అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం
- ప్రపంచ ట్రామా డే
- మదర్ థెరిసా శాంతి నోబెల్ బహుమతి స్వీకరించిన రోజు (1979)
- కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తాష్కెంట్‌లో స్థాపించబడింది (1920)
- స్వాతంత్ర్య సమరయోధుడు ఆర్. కె. షణ్ముఖం చెట్టి జయంతి (1892)

"పూల వాసన గాలి వాలును బట్టి వ్యాపిస్తుంది. మనిషి మంచిదనం మాత్రం నాలుగుదిక్కులకూ వ్యాపిస్తుంది" -

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## రైతుమిత్ర: యాసంగి పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు



ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని తెలుపుతూ, యాసంగి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు దానికి గల కారణాలు, నివారణ చర్యలను ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు ఎం. సాయిచరణ్ తెలియజేశారు. తెలంగాణలో వరి తర్వాత ఎక్కువగా మొక్కజొన్న, కంది, పెసలు, మినుము, శనగ, నువ్వులు, మిర్చి, చెరుకు, ఇతర పంటల సాగులో వచ్చే కాండం తొలుచు, పేనుబంక, రసం పీల్చే, ఆకుతొలుచు, శనగ పచ్చ, రబ్బరు పురుగులు, కత్తెర పురుగులకు వాటికి వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు, మట్టి పరీక్ష, విత్తన మోతాదు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ యాజమాన్యం గురించి తగిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. అలాగే పంట పొలాల్లో రసాయన మందులు వాడే ముందు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 18

- జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత, కవి సమ్రాట్ బిరుదాంకితుడు విశ్వనాథ సత్యనారాయణ వర్ధంతి
- ప్రపంచ మెనోపాజ్ డే
- భారతదేశం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ప్రారంభించిన రోజు (2010)
- జేమ్స్ వాట్సన్, ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ వికిన్స్ లకు మెడిసిన్ లో డిఎన్ఎ నిర్మాణానికి గాను 1962 లో నోబెల్ బహుమతి లభించింది.
- బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ వ్యవస్థాపితమైంది (1922)

## స్ఫూర్తి: విద్యతో విజయానికి బాటలు వేస్తున్న భాగ్యలక్ష్మి పాసుల




నేటి పోటీ ప్రపంచంలో విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాదు. విద్యార్థుల కలలను అర్థం చేసుకుని, వారి లక్ష్యసాధనకు సరైన మార్గాన్ని చూపించడమే నిజమైన విద్య. అలాంటి గొప్ప లక్ష్యంతో విద్యా రంగంలో తనదైన గుర్తింపును సంపాదించుకుంటున్న వ్యక్తిత్వం భాగ్యలక్ష్మి పాసుల. విద్యావేత్తగా, మోటివేషనల్ స్పీకర్‌గా, కెరీర్ కౌన్సెలర్‌గా ఆమె అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా UPSC, APPSC, TGPSC వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. క్లిష్టమైన అంశాలను సులభంగా వివరించడం, నిరంతర ప్రాక్టీస్ ప్రాముఖ్యతను తెలియజేయడం, సరైన వ్యూహాలతో విజయానికి చేరువ చేయడం ఆమె బోధనా శైలిలోని ప్రత్యేకతలు.

విద్యార్థుల కెరీర్ అభివృద్ధితో పాటు యువతలో సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మహిళా సాధికారతకు తన వంతు కృషి చేయడం ఆమె వ్యక్తిత్వంలోని మరో విశేషం. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో విద్యా విషయాలను సమర్థవంతంగా ప్రజెంట్ చేయగల ఆమె సామర్థ్యం ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. విద్యా రంగంలో చేసిన కృషికి పలు అవార్డులు, పురస్కారాలు అందుకోవడం ఆమె ప్రస్థానంలో ప్రశంసనీయమైన అంశం.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## టిసాట్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







"దుఃఖాన్ని మరిపించగల దివ్యమైన ఔషధం పనిలో నిమగ్నమవడం" - సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

అక్టోబర్ 19th

RYTHUMITRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 22nd

MANOMITHRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 23rd

AAROGYAMITRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 24th

VYAVASAYAM

04:00PM – 05:00PM



"శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి" – చాణక్యుడు

All Rights Reserved. Copy-

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| అక్టోబర్ 20th<br><br>HORTICULTURE<br><br>04:00PM – 05:00PM<br><br>అక్టోబర్ 21th<br><br>SAGUCHATTALU 04:00PM – 05:00PM<br><br>అక్టోబర్ 25th<br><br>Spoorthy 11:00AM – 12:00PM<br><br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br><br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br><br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు TGPSC AEE RECRUITMENT<br><br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br><br>07:00AM – 07:30AM 07:30AM – 08:00AM<br><br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br><br>TGPRB - 2026 SI & CONSTABLE SPECILA<br><br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br><br>08:00PM – 08:30PM 08:30PM – 09:00PM | అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br><br>RRB LOCO PILOT EXAM SPECIAL<br><br>06:00 AM to 07:00 AM 07:00 AM to 08:00 AM<br><br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br><br>TGPRB - 2026 SI & CONSTABLE SPECIAL<br><br>08:00AM – 08:30AM 08:30PM – 09:00AM<br><br>09:00AM – 09:30AM 09:30AM – 10:00AM<br><br>అక్టోబర్ 25th<br><br>AAROGYAMITHRA<br><br>11:00AM - 12:00PM<br><br>అక్టోబర్ 25th<br><br>MANOMITHRA<br><br>12:00PM – 01:00PM<br><br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br><br>DR. BROAU<br><br>01:00PM – 02:00PM |

All Rights Reserved.

| ప్రత్యేక ప్రసారాలు: ఐ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE 08:00AM – 08.30AM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 10:00PM 10:00PM – 11:00PM | అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM 09:00PM - 10:00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE 09:30PM – 10.00PM<br>అక్టోబర్ 19th - అక్టోబర్ 25th వరకు<br>OSMANIA UNIVERSITY 10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET